# <u>పత్రికా ప్రకటన</u>

**తేది.08.12.2017.**

# సెల్‌ఫోన్ దొంగిలించిన పాత నేరస్థుడు అరెస్ట్

## *సుమారు 20 వేల విలువైన సెల్‌ఫోన్‌ను స్వాధీనం*

విజయవాడ నగర పోలీస్ కమీషనరేట్ పరిధిలో వివిధ నేరాలను అరికట్టి నిందితులను పట్టుకునేందుకు పోలీస్ కమీషనర్ శ్రీ డి.గౌతం సవాంగ్ ఐపిఎస్ గారి ఆదేశాలపై సిసిఎస్ పోలీసు బృందాలు నగరంలో పటిష్టమైన నిఘా ఏర్పాటు చేయడం జరిగింది. ది.08.12.2017న ఒన్‌టౌన్ పోలీస్‌స్టేషన్ పరిధి నందు గల కెనాల్ రోడ్, రథం సెంటర్ సమీపంలో అనుమానాస్పదంగా ఉన్న ఒక వ్యక్తిని అదుపులోకి తీసుకుని విచారించడం జరిగింది.

విచారణలో నిందితుడు గతంలో 2010 సం॥లో సెల్‌ఫోన్ దొంగతనానికి పాల్పడి అరెస్టు కాబడి జైలుకు వెళ్ళి శిక్ష అనుబవించిన పాత నేరస్థుడిని అదుపులోనికి తీసుకుని విచారించగా తన పాత ప్రవృత్తిన మానక మరలా దొంగతాలకు పాల్పడినట్లు వెల్లడి కావడంతో ఇతన్ని అరెస్ట్ చేసి, అతని వద్ద శ్యాంసంగ్ సెల్‌ఫోన్ సుమారు రూ.20 వేల విలువైన ఫోన్‌ను స్వాధీనం చేసుకోవడం జరిగింది.

కృష్ణా జిల్లా, మచిలీపట్నంకు చెందిన యార్లగడ్డ ప్రసాదు (33) పాత నేరస్థుడు. విజయవాడ బస్టాండ్, రైల్వేస్టేషన్ పరిసర ప్రాంతాలలో తిరుగుతూ నిద్రించుచున్న ప్రయాణికుల జేబుల్లోని చిన్న చిన్న చిల్లర దొంగతనాలకు పాల్పడి ఈ క్రమంలో కృష్ణలంక పోలీస్‌స్టేషన్‌లో ఒక ఇంటిలో సెల్‌ఫోన్ మరియు డబ్బులు దొంగలించగా 2010 సంవత్సరంలో కృష్ణలంక పోలీస్‌వారు అరెస్టు చేసి జైలుకు పంపడం జరిగింది. నిందితుడు జైలునుండి బయటకు వచ్చిన తరువాత తన పాత ప్రవృత్తిని మానక మరలా 2016వ సంవత్సరం జులై నెలలో పటమట, స్టెల్లా కాలేజ్ దగ్గర గల సాయిబాబా గుడి దగ్గర ఒక మహిళపార్క్ చేసిన యాక్టివా బండి డిక్కీలోని సెల్‌ఫోన్‌ను పెట్టడం గమనించి పథకం ప్రకారం డిక్కీని తెరిచి దానిలోని శ్యాంసంగ్ సెల్‌ఫోన్ దొంగిలించడం జరిగింది.

ఈ నేపథ్యంలో ది.8.12.17న ఒన్‌టౌన్ పోలీస్‌స్టేషన్ పరిధి నందు కెనాల్ రోడ్, రథం సెంటర్ సమీపంలో ఉన్న పై నిందితుడిని సిసిఎస్ పోలీసులు అరెస్ట్ చేసి, **<u>అతని వద్ద నుండి సుమారు రూ.20 వేల విలువైన శ్యాంసంగ్ సెల్‌ఫోన్‌ను స్వాధీనం చేసుకోవడం జరిగింది.</u>**

--xx--